భవిత కేంద్రాన్ని ఎంఈవో తనిఖీ

- ప్రత్యేక అవసరాల విద్యార్థులపై
- శ్రద్ధ వహించాలని ఆదేశం

అచ్చంపేట రూరల్, సెప్టెంబర్ 11 : ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థులపై శ్రద్ధ వహించాలని నాగర్‌కర్నూల్ జిల్లా విద్యాధికారి గోవిందరాజులు సూచించారు. బుధవారం పట్టణంలోని ఎంఆర్‌సీ ఆవరణంలోని భవిత కేంద్రాన్ని డీఈవో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థులకు అందుతున్న సౌకర్యాల గురించి ఇన్‌చార్జి ఎంఈవో శంకర్ నాయక్‌ను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎస్‌వో షర్ఫొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

అగ్రిసెట్ ఫలితాల్లో మెరిసిన గీత

- రాష్ట్రస్థాయిలో 13వ ర్యాంకు

గీత

వంగూరు, సెప్టెంబర్ 11 : మండలంలోని డిండిచింతపల్లి గ్రామానికి చెందిన పున్నమల్ల గీత అగ్రిసెట్ ఫలితాల్లో మెరిసింది. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం విడుదల చేసిన అగ్రిసెట్ ఎంట్రన్స్ పరీక్ష ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో 13వ ర్యాంకు సాధించింది. దీంతో ఆమె తల్లిదండ్రులు ఆంజనేయులు, విజయ సంతోషం వ్యక్తం చేయగా.. గ్రామస్తులు అభినందించారు.

ముంపు గ్రామాల్లో సర్వే

అచ్చంపేట రూరల్, సెప్టెంబర్ 11 : మండలంలోని నక్కల గండి రిజర్వాయర్ ముంపు గ్రామాలైన మార్లపాడుతండా, కేశ్యాతండాలో రెవెన్యూ అధికారులు ఇంటింటి సర్వే నిర్వహించారు. బుధవారం డిప్యూటీ తాసీల్దార్ అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. సర్వేలో భాగంగా మార్లపాడుతండాలో 112, కేశ్యాతండాలో 12 ఇండ్లకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ చట్టం వర్తింపజేయనున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌ఐ రాత్లావత్ బలరాం, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ పాల్గొన్నారు.

వెల్దండ తాసీల్దార్‌గా కార్తీక్‌కుమార్

వెల్దండ, సెప్టెంబర్ 11 : మండల నూతన తాసీల్దార్‌గా కార్తిక్‌కుమార్ నిమాయామక మయ్యారు. ఈ మేరకు బుధవారం కలెక్టర్ సంతోష్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.

వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలి

బల్మూరు, సెప్టెంబర్ 11 : గ్రామాల్లో వ్యాధులు రాకుండా వైద్య సిబ్బంది ముందస్తు చర్యలు చేపట్టాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో తారాసింగ్ ఆదేశించారు. బుధవారం మండలంలోని కొండనాగుల, బల్మూరు ప్రభుత్వ దవాఖానలను ఆయన తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి రక్త పరీక్షలు నిర్వహించాలని సూచించారు. రోగులకు, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలన్నారు. గ్రామాల్లో జరుగుతున్న టీకా కార్యక్రమాన్ని పరిశీలించారు.

పెండింగ్ డీఏలను విడుదల చేయాలి

కల్వకుర్తిరూరల్, సెప్టెంబర్ 11 : ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న డీఏలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని నాగర్‌కర్నూల్ జిల్లా టీయూటీఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శైలం, రవీందర్ బుధవారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం ఐదు డీఏలు బకాయి ఉందని డీఏలతోపాటు పీఆర్‌సీ విడుదల చేయాలన్నారు. సర్వీస్ రూల్స్ సమస్యలను పరిష్కరించి ప్రభుత్వ విద్యా బలోపేతానికి కృషి చేయాలన్నారు.

పారిశుధ్య పనులు చేపట్టాలి

చారకొండ, సెప్టెంబర్ 11 : గ్రామాల్లో నిత్యం పారిశుధ్య పనులు చేపట్టి, సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తుగా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో ఇసాక్‌హుస్సేన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు.

పూజలు అందుకుంటున్న గణనాథులు

తిమ్మాజిపేట, సెప్టెంబర్ 11 : తిమ్మాజిపేట మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రతిష్ఠించిన వినాయక మండపాల వినాయకులకు పూజలు కొనసాగుతున్నాయి. బుధవారం వినాయక ఉత్సవాలలో భాగంగా పలు గ్రామాల్లో ఐదో రోజు పూజలను, అన్నదానాలు, ప్రసాద వితరణలు చేపట్టారు. మండల కేంద్రంతో పాటు, ఇప్పలపల్లి, బుద్ధసముద్రం, మరికల్, అప్పాజిపల్లి, కోడుపర్తి, పలు తండాల్లో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహాల వద్ద ఉదయం, సాయంత్రం ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజలను నిర్వహించి అఖండ భజనలు నిర్వహిస్తున్నారు.

పెద్దకొత్తపల్లి మండలంలో..

పెద్దకొత్తపల్లి, సెప్టెంబర్ 11: మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయకుడికి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. రాత్రి వేళల్లో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పెద్దకొత్తపల్లిలో ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన మట్టి గణపతికి బుధవారం ప్రత్యేక పూజలు చేసి అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో నిర్వాహకులు రఘుపతిరెడ్డి, రవీందర్‌రెడ్డి, రాజశేఖర్, కివోర్, నాగరాజు, శ్రీనివాస్‌రెడ్డి, ప్రసాద్ ఉన్నారు.

పెంట్లవెల్లిలో..

పెంట్లవెల్లి, సెప్టెంబర్ 11 : మండలం కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలలో కొలువుదీరిన గణనాథులకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. బుధవారం ఐదో రోజు మండల కేంద్రంలోని రామాలయ కాలనీలో రామసేన కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద స్వామివారికి కాలనీవాసులు ప్రత్యేక పూజలు చేసి అన్నదానం చేశారు.

100 రకాల ప్రసాదం..

బిజినేపల్లి, సెప్టెంబర్ 11 : మండలంలోని ఆయా గ్రామాల్లో బుధవారం ఐదో రోజు గణేశ్ నవరాత్రులు కొనసాగాయి. ఈ సందర్భంగా బిజినేపల్లిలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతికి వందర కాల ప్రసాదాలను తయారు చేసి నైవేద్యంగా పెట్టారు. అదేవిధంగా పాలెం, బిజినేపల్లి, మంగనూరు, వడ్డెమాన్ గ్రామాల్లో నిమజ్జనోత్సవాలను నిర్వహించారు.

బిజినేపల్లిలో గణపతికి వంద రకాల ప్రసాదాలను పెట్టిన భక్తులు

పూజలందుకుంటున్న వినాయకులు

కల్వకుర్తి, సెప్టెంబర్ 11 : వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కల్వకుర్తి పట్టణంలో విఘ్నేశ్వరులు పూజలందుకుంటున్నారు. సుభాష్‌నగర్, వేంకటేశ్వర దేవాలయం వద్ద శక్తి వీర్ హనుమాన్ యువసేన ఆధ్వర్యంలో కొలువుదీరిన వినాయకుని మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, మాజీ సర్పంచ్ ఆనంద్‌కుమార్, సీఐ నాగార్జున, ఎస్సై మాధవరెడ్డి పాల్గొన్నారు.

భక్తులకు అన్నదానం..

చారకొండ, సెప్టెంబర్ 11: నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన మండపాల్లో గణనాథులకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. మండలంలోని మర్రిపల్లిలో ఏర్పాటు చేసిన గణనాథుడి వద్ద బిట్ల సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు.

గద్దర్ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ

అమ్రాబాద్, సెప్టెంబర్ 11 : మండలంలోని మన్ననూర్‌లో ప్రజా యుద్ధనౌక గద్దర్ విగ్రహం ఏర్పాటుకు స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ బుధవారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో తన పాటలతో ప్రజలను ఉత్తేజపరిచారని గుర్తు చేశారు.

భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవం

ర్యాలీలో పాల్గొన్న అటవీశాఖ అధికారులు, సిబ్బంది

అచ్చంపేటటౌన్, సెప్టెంబర్ 11 : జాతీయ అటవీ అమర వీరుల దినోత్సవం సందర్భంగా అచ్చంపేట పట్టణంలో అటవీ శాఖ అధికారులు పట్టణ ప్రధాన రహదారి గుండా అటవీ శాఖ వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ కూడలి వద్ద అటవీ శాఖ అధికారులు మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించి వీర మరణం పొందిన అటవీ కోల్పోయిన శాఖ అధికారులకు నివాళులర్పించారు.

కందనూలులో తాసీల్దార్ల బదిలీ

నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 11(నమస్తే తెలంగాణ) : నాగర్‌కర్నూల్ జిల్లాలో తాసీల్దార్లం దరూ బదిలీ అయ్యారు. జిల్లా ఏర్పడినప్పటి నుంచి కూడా ఒకేసారి ఈ స్థాయిలో తాసీల్దార్ల బదిలీలు జరగలేదు. కలెక్టర్ సంతోష్

తాసీల్దార్ల బదిలీలు ఇలా..

శోభారాణి సూపరింటెండెంట్ కలెక్టరేట్, సురేశ్‌బాబు పదర, జయంతి పెంట్లవెల్లి, విజయ్‌సింహా డీఏవో అచ్చంపేట ఆర్డీవో కార్యాలయం, భరత్‌కుమార్ డీఏవో కొల్లాపూర్ ఆర్డీవో కార్యాలయం, రామకృష్ణయ్య తిమ్మాజిపేట, ఎండీ జాకీర్ అలీ తెలకపల్లి, తబితారాణి నాగర్‌కర్నూల్, కిరణ్మయి తాడూరు, కార్తీక్‌కుమార్ పరిపాలనలోనూ తొలి నుంచీ తనదైన ముద్ర వేస్తూ ముందుకు సాగుతున్నారు. ఈ క్రమంలో పరిపాలనలోనూ అదే ఒరవడి కొనసాగిస్తూ తాసీల్దార్లను బదిలీ చేయడం విశేషం.

మార్ వెల్దండ, సునీత చారకొండ, మురళీమోహన్ వంగూరు, రామకోటి ఊర్కొండ, శైలేందర్‌కుమార్ అచ్చంపేట, జి.శ్రీకాంత్ బల్మూర్, పాండు లింగాల, ప్రమీల ఉప్పునుంతల, చెన్నకిష్టన్న అమ్రాబాద్, మోహన్ పెద్దకొత్తపల్లి, చంద్రశేఖర్ సూపరింటెండెంట్ కలెక్టరేట్, రవికుమార్ సుపరింటెండెంట్ కలెక్టరేట్, యూసఫ్‌అలీ సూపరింటెండెంట్ కలెక్టరేట్‌కు బదిలీలు అయ్యాయి.

విద్యార్థులపై బాధ్యత వహించాలి

అమ్రాబాద్, సెప్టెంబర్ 11 : విద్యార్థుల రక్షణ విషయంలో ఉపాధ్యాయులు, వసతి గృహ సిబ్బంది బాధ్యతగా వహించాలని గురుకులాల మహబూబ్‌నగర్ రీజనల్ అధికారి కళ్యాణి ఆదేశించారు. బుధవారం మండలంలోని మన్ననూర్‌లో ఉన్న గిరిజన బాలుర గురుకుల పాఠశాల, కళాశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురుకుల విద్యాలయ భవనాన్ని, వర్షాలకు దెబ్బతిన్న పురాతన భవనాలను ఆమె పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయుల సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థులపై సిబ్బంది బాధ్యత కలిగి ఉండాలన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వారు అనారోగ్యాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వసతి గృహంలోనే విద్యార్థులకు తరగతి గదులను ఏర్పాటు చేయాలన్నారు. ఆమె వెంట ప్రిన్సిపాల్ గోవర్ధన్, సిబ్బంది ఉన్నారు.

సుప్రీం కోర్టు తీర్పునకు నిరసనగా కలెక్టరేట్‌లో వినతి

నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 11 : ఎస్సీ, ఎస్టీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునకు నిరసనగా బుధవారం వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లోని ఏవో చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి చింతసత్తి మాట్లాడుతూ వర్గీకరణ చేయడానికి రాజ్యాంగంలోని ఆర్టికల్ 341 పరిగణలోకి తీసుకోకుండా ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు, సూచనలను మెజార్టీ దళితులు, గిరిజనులు, పార్లమెంట్ సభ్యులు, సంఘాలు వ్యతిరేకిస్తున్నాయన్నారు.

కొండారెడ్డిపల్లిలో సర్వే

సర్వే చేస్తున్న అధికారులు

వంగూరు, సెప్టెంబర్ 11 : మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో సోలార్ విద్యుత్ ఏర్పాటు కోసం బుధవారం నుంచి సర్వే ప్రారంభమైంది. సర్వే కోసం గ్రామ ప్రత్యేకాధికారైన జేడీఏ రమేశ్ ఆధ్వర్యంలో సోలార్ విద్యుత్ జిల్లా ఎండీ పండరి, డీఆర్‌డీవో చిన్న ఓబులేశ్, ఎస్ఈ వెంకటేశ్వర్లు నేతృత్వంలో సర్వే నిర్వహించారు.

పడేసిన బ్లూచిప్

సెన్సెక్స్ 398, నిఫ్టీ 122 పాయింట్ల పతనం

ముంబై, సెప్టెంబర్ 11: దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడోరోజు నష్టాలోకి జారుకున్నాయి. బ్లూచిప్ సంస్థల షేర్లు కుప్పకూలడంతో ప్రారంభంలో లాభపడిన సెన్సెక్స్ చివర్లో భారీగా నష్టపోయింది. అటు నిఫ్టీ తన 25 వేల మార్క్ దిగువకు పడిపోయింది. టాటా మోటర్స్, రిలయన్స్, ఎల్ అండ్‌టీ షేర్లలో అమ్మకాలు పోటెత్తడంతో పాటు అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన ప్రతికూల సంకేతాలు నష్టాలవైపు నడిపించాయి. ఇంట్రాడేలో 500 పాయింట్ల వరకు నష్టపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 398.13 పాయింట్లు కోల్పోయి 81,523.16 వద్ద ముగిసింది. మరో సూచీ నిఫ్టీ 122.65 పాయింట్లు కోల్పోయి 24,918.45 వద్ద ముగిసింది. 30 షేర్ల ఇండెక్స్‌లో టాటా మోటర్స్ అత్యధికంగా 6 శాతం నష్టపోయి టాప్ లూజర్‌గా నిలిచింది. ఎన్‌టీపీసీ, అదానీ పోర్ట్స్, ఎల్‌అండ్‌టీ, ఎస్బీఐ, జేఎస్‌డబ్ల్యూ స్టీల్ కూడా నష్టపోయాయి. కానీ, ఏషియన్ పెయింట్స్, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌యూఎల్, బజాజ్ ఫిన్‌సర్వ్‌లు మాత్రం లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్యారెల్ క్రూడాయిల్ ధర 70 డాలర్ దిగువకు పడిపోయినప్పటికీ ఆసియా మార్కెట్లలో కరెక్షన్ జరిగిందని జియోజిట్ ఫైనాన్షియల్ సర్వీసెస్ హెడ్ వినోద్ నాయర్ తెలిపారు. చైనా ఆర్థిక వ్యవస్థ మందగిస్తున్నదన్న వార్తలు మార్కెట్ సెంటిమెంట్‌ను నిరాశపరిచిందన్నారు. రంగాలవారీగా ఆయిల్ అండ్ గ్యాస్ 2.25 శాతం, మెటల్ 1.35 శాతం, యుటిలిటీ 1.29 శాతం, ఆటో 1.17 శాతం, కమోడిటీస్ 1.14 శాతం, టెలికం రంగ షేర్లు కుదేలయ్యాయి.

డిసెంబర్ 11 నుంచి 'భౌమా కొనెక్స్‌పో'

హైదరాబాద్, సెప్టెంబర్ 11(నమస్తే తెలంగాణ): అమెరికన్ అసోసియేషన్ ఆఫ్ ఎక్విప్‌మెంట్ మాన్యుఫ్యాక్చరర్స్‌తో కలిసి 'మెస్సె ముంచన్ ఇండియా' సంస్థ ఆధ్వర్యంలో డిసెంబర్ 11 నుంచి 14 వరకు గ్రేటర్ నోయిడాలో 'భౌమా కొనెక్స్‌పో ఇండియా' జరుగుతున్నది. ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరుకావాలని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి ఆహ్వానం అందింది. ఈ మేరకు బుధవారం సచివాలయంలో మంత్రితో ఈ కమిటీ భేటీ అయ్యింది. ఈ ఎక్స్‌పోలో ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలకు చెందిన వెయ్యికి పైగా సంస్థలు పాల్గొని తమ ఉత్పత్తులను ప్రదర్శించనున్నాయి. ఈ కార్యక్రమాన్ని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ప్రారంభించనున్నారు. నిర్మాణ రంగ పరికరాలు ఈ ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించనున్నారు.

అలోపెక్స్‌తో భారత్ బయోటెక్ జట్టు

హైదరాబాద్, సెప్టెంబర్ 11: యాంటీ-మైక్రోబయాల్ వ్యాక్సిన్ ఏవీ0328 కోసం అలోపెక్స్ కంపెనీతో భారత్ బయోటెక్ జట్టు కట్టింది. భారత్‌తోపాటు ఇతర అల్పాదాయ, దిగువ మధ్యశ్రేణి ఆదాయ దేశాల్లో ఏవీ0328 అమ్మకాలు జరుగనున్నాయని సంస్థలు తెలిపాయి. 'అలోపెక్స్ సంస్థ సహకారంతో అవసరం ఉన్న దేశాల్లో ఏవీ0328 వ్యాక్సిన్‌ను తీసుకొస్తుండటం మాకు గర్వంగా ఉన్నది. వ్యాక్సినేషన్ ద్వారా యాంటీ-మైక్రోబయాల్ రెసిస్టెన్స్‌ను తగ్గించే మార్గాలను అందుబాటులోకి తేవడమే మా లక్ష్యం. సురక్షిత, నాణ్యమైన వ్యాక్సిన్లను అందుబాటు ధరల్లో తీసుకురావడానికే మా ఈ భాగస్వామ్యం' అని హైదరాబాద్ కేంద్రంగా పని చేస్తున్న ప్రముఖ ఔషధ రంగ సంస్థ భారత్ బయోటెక్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ కృష్ణ ఎల్ల అన్నారు.

30 కోట్ల నీరవ్ ఆస్తులు జప్తు

పీఎన్‌బీ కేసులో తాజాగా అటాచ్ చేసిన ఈడీ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11: నీరవ్ మోదీకి చెందిన మరో రూ.29.75 కోట్ల విలువైన ఆస్తుల్ని జప్తు చేసినట్టు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) బుధవారం తెలిపింది. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన 2 బిలియన్ డాలర్ల (డాలర్‌తో పోల్చితే ప్రస్తుత రూపాయి విలువలో దాదాపు రూ.17 వేల కోట్లు) పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) కుంభకోణంలో వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీ ప్రధాన నిందితుడిగా ఉన్న విషయం తెలిసిందే. ఆయన మేనమామ, రత్నాల వ్యాపారి మెహుల్ చోక్సీ సైతం కీలక నిందితుడే. ఇక ఈ వ్యవహారంలో మనీ లాండరింగ్ నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసిన ఈడీ.. ఇప్పటిదాకా దేశ, విదేశాల్లోని రూ.2,596 కోట్ల విలువైన నీరవ్ ఆస్తుల్ని అటాచ్ చేసింది. కాగా, తాజా జప్తులో బ్యాంక్ డిపాజిట్లు, భూమి, భవనాలున్నట్టు ఓ ప్రకటనలో ఈడీ పేర్కొన్నది. పీఎన్‌బీ మోసం నేపథ్యంలో నీరవ్ మోదీ, మెహుల్ చోక్సీలు దేశం విడిచి పరారైపోగా.. నీరవ్ ఇప్పుడు బ్రిటన్ జైలులో ఉన్నాడు. అతని అప్పగింత కోసం ఈ కేసును దర్యాప్తు చేస్తున్న సీబీఐ విశ్వ ప్రయత్నాలనే చేస్తున్నది. ముంబైలోని బ్రాడీ హౌజ్ పీఎన్‌బీ శాఖ కేంద్రంగా ఈ కుంభకోణం జరిగింది. బ్యాంక్ ఉన్నతాధికారులతో కలిసి నకిలీ/మోసపూరిత ఎల్‌వోయూలతో నీరవ్, చోక్సీలు వేల కోట్ల రుణాలను పొందారు. ఇక ఈ కేసు దర్యాప్తులో భాగంగా ఇప్పటిదాకా రూ.1,052.42 కోట్ల సొమ్మును పీఎన్‌బీ, ఇతర బ్యాంకులకు అప్పజెప్పినట్టు ఈడీ వర్గాలు చెప్తున్నాయి.

త్వరలో ఎంఎస్ఎంఈ పాలసీ

జయేశ్ రంజన్

హైదరాబాద్, సెప్టెంబర్ 11 (నమస్తే తెలంగాణ): టెక్నాలజీని అధునీకరించడం తోపాటు ఉత్పత్తిని మరింత పెంచేందుకు దోహదపడే విధంగా నూతన ఎంఎస్ ఎంఈ పాలసీని త్వరలో అందుబాటులోకి తీసుకురాబోతున్నట్లు ఐటీ, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ చెప్పారు. సాంకేతికతను మెరుగుపర్చేందుకు ద్రవ్యపరమైన మద్దతునిచ్చే మొదటి రాష్ట్రంగా తెలంగాణ అవతరిస్తుందని సీఐఐ ఆధ్వర్యంలో డిఫెన్స్ మరియు స్పేస్ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. మౌలిక సదుపాయాలు, ప్రతిభ, నూతన ఆవిష్కరణల ఆవశ్యకతను ప్రస్తావిస్తూ, తెలంగాణ రాష్ట్రం ప్రైవేటు సంస్థల భాగస్వామ్యంతో రక్షణ, ఏరోస్పేస్ రంగంలో వృద్ధిని కొనసాగిస్తున్నదని వివరించారు.

మేకిన్ తెలంగాణే లక్ష్యం

ఏఐని అందరికీ అందుబాటులోకి తేవాలి • రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

క్యూనీఎఫ్ఐ సదస్సును జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్, సెప్టెంబర్ 11 (నమస్తే తెలంగాణ): రాష్ట్రాన్ని ఉత్పాదక రంగంలో అగ్రగామిలా నిలిపేలా 'మేకిన్ తెలంగాణ' భావనను పెంపొందించాల్సిన అవసరం ఉందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పారిశ్రామిక రంగానికి పిలుపునిచ్చారు. దేశీయ మార్కెట్‌లో తెలంగాణ ఉత్పత్తులకు ఆదరణ ఉండేలా నాణ్యతకు ప్రాధాన్యతనివ్వాలని సూచించారు. క్వాలిటీ సర్కిల్ ఫోరం ఆఫ్ ఇండియా (క్యూనీఎఫ్ఐ) హైదరాబాద్ చాప్టర్ 38వ వార్షిక సదస్సును బేగంపేటలోని ఓ హోటల్‌లో ప్రారంభించిన అనంతరం ఆయన ప్రసంగించారు. పరిమాణంపైనే కాకుండా నాణ్యతకు ప్రాధాన్యతనిస్తే దేశమంతా మనవైపు చూస్తుందన్నారు. ఇక ఉద్యోగుల సృజనాత్మకతను వెలికితీసి ఆయా రంగాల్లో ఉత్పాదకతను పెంచేందుకు క్వాలిటీ ఫోరం చేస్తున్న కృషిని మంత్రి శ్రీధర్ బాబు అభినందించారు. 'క్యాంపస్ టు కార్పొరేట్' అనే మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని రూపొందించడం ప్రశంసనీయమని కొనియాడారు. క్వాలిటీ సర్కిల్ శిక్షణ కార్యక్రమాలకు సహకరించిన ఈసీఐఎల్, ఎన్‌ఎండీసీ, ఆర్టీసీ, థర్మోపాడ్స్, థర్మోకేబుల్స్, ఉషా ఇంటర్నేషనల్, టాటా గ్రూప్, రేణుకా ప్లాస్టిక్, తోషిబా, రామ్‌కో, కెసీపీ సిమెంట్స్, హెచ్ఎల్, మిథాని, బీఈఎల్ సంస్థలకు ఈ సందర్భంగా మంత్రి ప్రోత్సాహకాలు అందజేశారు.

కృత్రిమ మేధను ప్రోత్సహిస్తాం

కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లేదా ఏఐ)ను అందరికీ అందుబాటులోకి తెచ్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని తెలంగాణ ప్రభుత్వం తన వంతు కృషి చేస్తోందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. రోజువారీ కార్యక్రమాల్లోనూ ఏఐ భాగమైపోయిందని, దీనిని మరింతగా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం తగిన విధానాలతో ముందుకుపోతోందని చెప్పారు. ఇందులో భాగంగానే విద్యార్థుల భవిష్యత్ అవసరాలు తీర్చేలా స్కిల్డ్ వర్శిటీల ఏర్పాటుకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. ఏఐ వినియోగంపై ఉద్యోగులు, కార్మికులు, పరిశ్రమ ప్రతినిధులకు అవగాహన కల్పిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఫోరం జాతీయ చైర్మన్ శ్యామ్ మోహన్, హైదరాబాద్ చాప్టర్ చైర్మన్ బాలకృష్ణారావులు కూడా మాట్లాడారు.

మళ్లీ భారత్‌కు ఫోర్డ్?

న్యూఢిల్లీ/చెన్నై, సెప్టెంబర్ 11: భారతీయ మార్కెట్‌కు గుడ్‌బై చెప్పిన అగ్రరాజ్యం ఆటో దిగ్గజం ఫోర్డ్.. త్వరలోనే రీఎంట్రీ ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. అమెరికా పర్యటనలో ఉన్న తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్.. ఆ సంస్థ ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తమ రాష్ట్రంతో మూడు దశాబ్దాలుగా ఉన్న అనుబంధాన్ని కొనసాగించాలని, చెన్నైలోని ప్లాంట్‌ను తిరిగి తెరవాలని స్టాలిన్ కోరారు. ఈ మేరకు తమిళనాడు సీఎం 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. దీంతో ఫోర్డ్ పునరాగమనంపై తిరిగి అంచనాలు ఏర్పడుతున్నాయి. కాగా, 2021లో భారతీయ మార్కెట్ నుంచి ఫోర్డ్ వైదొలగిన విషయం తెలిసిందే. భారీ నష్టాల తోనే కంపెనీ ఈ నిర్ణయం తీసుకున్నది. అంతేగాక చెన్నైలోని తమ ప్లాంట్‌నూ జేఎస్‌డబ్ల్యూ గ్రూప్‌నకు అమ్మాలనుకున్నది. అయితే గత ఏడాది డిసెంబర్‌లో ఈ ప్రణాళికల నుంచి వెనక్కి తగ్గింది. ఈ క్రమంలోనే ఈ ఏడాది జనవరిలో కొత్త ప్రణాళికలకు శ్రీకారం కూడా చుట్టింది. అయితే మళ్లీ పెద్దగా కదలికలేవీ లేక పోవడంతో ఫోర్డ్ రాక సందిగ్ధంలో పడింది. కానీ స్టాలిన్ అభ్యర్థనకు ఫోర్డ్ నుంచి సానుకూల స్పందనే వచ్చినట్టు తెలుస్తున్నది. దీంతో ఫోర్డ్‌పై మళ్లీ ఊహాగానాలు ఊపందుకుంటున్నాయి. ఇదిలావుంటే చెన్నై ప్లాంట్‌లో హైబ్రిడ్, ఎలక్ట్రిక్ వెహికిల్స్ (ఈవీ)ను తయారు చేసేందుకు ఫోర్డ్ ఆసక్తితో ఉన్నట్టు సమాచారం. 1990లో ఫోర్డ్.. భారతీయ మార్కెట్‌లోకి ప్రవేశించింది. 2019లో మహీంద్రా అండ్ మహీంద్రాతో జట్టు కట్టినా కలిసిరాలేదు. కరోనా పరిస్థితుల నడుమ పూర్తిగా దేశీయ మార్కెట్‌కు దూరమైంది.

ఎంజీ మోటర్ సరికొత్త ఈవీ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11: ఎంజీ మోటర్.. దేశీయ మార్కెట్లోకి మరో ఈవీని పరిచయం చేసింది. మూడు రకాల్లో లభించనున్న ఈ కారు ప్రారంభ ధర రూ.9.99 లక్షలు. ఈ ధరలు ఢిల్లీ షోరూంనకు సంబంధించినవి. 38 కిలోవాట్ల బ్యాటరీ ప్యాక్ కలిగిన ఈ కారు సింగిల్ చార్జింగ్‌తో 331 కిలోమీటర్లు ప్రయాణించనున్నది. 15.6 ఇంచుల టచ్‌స్క్రీన్, 8.8 ఇంచుల డిజిటల్ డ్రైవర్ డిస్‌ప్లే, వైర్‌లెస్ ఫోన్ చార్జింగ్, ఆటోమేటిక్ ఏసీ, ఆరు ఎయిర్‌బ్యాగ్, ట్రైర్ ప్రెషర్ మానిటరింగ్ సిస్టమ్, ఎలక్ట్రానిక్ స్టేబిలిటీ కంట్రోల్ సిస్టమ్ వంటి ఫీచర్స్‌తో తీర్చిదిద్దింది. 3.3 కిలోవాట్ల ఏసీ చార్జర్ 13.8 గంట